



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 6 సెప్టెంబర్ 2025 : పేజీలు 11


# తల్లిదండ్రులు జన్మనిస్తే ..
# గురువులు జీవితాన్ని ఇస్తారు...

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ● డిఇఓ రేణుకాదేవి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):** తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని, తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి మిగతా 3లో

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

◆ ఆమనగల్లులో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం
◆ సురసముద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల చెరువు కుంటల్లో గణనాధుల నిమజ్జనం



సురసముద్రం చెరువులో గంగమ్మ ఒడిలోకి చేరుతున్న బొజ్జ గణపయ్య

**ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):** తొమ్మిదిరోజుల పాటు భక్తుల పూజలందుకున్న విఘ్నేశ్వరుడు శుక్రవారం గంగమ్మ ఒడిలోకి చేరాడు. ఆమనగల్లు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం ఉత్సవకమిటిల ఆధ్వర్యంలో గణేష్ నిమర్జనోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆమనగల్లు పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రతిష్టించిన బొజ్జ గణపయ్యలకు భక్తులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలతో పాటు మిగతా 2లో

## గురువు లేని సమాజం లేదు

: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే




గురువులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 05) :** సమాజంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుందని, గురువు లేని సమాజాన్ని ఊహించలేమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే మిగతా 2లో



గురువుకు పాదాభి వందనం చేస్తున్న ఎమ్మెల్యే

## నిబంధనలు సామాన్యులకేన...?
## పోలీసులకు వర్తించవా...?

● ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి ● పేదోడికి తట్టెడు ఇసుక కావాలంటే పలు నిబంధనలు...? ● పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఇసుక కోసం అనుమతులు ఉండవా? ● కాంట్రాక్టర్‌తో కుమ్ముక్కై కొమ్ముకాస్తున్న పోలీసులు ● చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే, చట్టం చేతిలో ఉందని చుట్టంలా వాడుకుంటున్న వైనం ● అభివృద్ధి నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ తో కుమ్మక్కై అక్రమ ఇసుక రవాణాకు తెరలేపిన పోలీసులు

3 లో



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 05):**

## హత్యకు గురైన స్వాతి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):**

వికారాబాద్ మండలం కామారెడ్డి గూడ, పులుసు మామిడి గ్రామాలలో బాధిత కుటుంబాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. భర్త చేతిలో దారుణంగా హత్యకు గురైన స్వాతి కుటుంబ సభ్యులను కామారెడ్డి గూడలో పరామర్శించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ జరిగిన సంఘటన విషయాలను తెలుసుకుని న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం పులుసు మామిడి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు శివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తల్లిదండ్రులను ఓదార్చారు.

# గురువు లేని సమాజం లేదు

మొదటిపేజీ తరువాయి...



క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తనకు పాఠాలు బోధించిన గురువులతో పాటుగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువుల కృషి, తమ శిష్యులను ఉన్నత స్థాయికి చేరాలన్న వారి తపనే నేడు ప్రపంచం ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందడానికి కారణమన్నారు. గురువులతో శిష్యులకు ఉండే అనుభందం చాలా గొప్పదన్నారు. చిన్న తనంలో తన గురువులు చెప్పిన పాఠాలు, నీతులు ఆయన ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. తాను అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా నడుచుకోవడానికి కారణం తనకు చదువు చెప్పిన గురువులేనన్నారు. తమ శిష్యులు ఎదగాలన్న స్వార్ధంతో గురువులు పనిచేస్తారని దానిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందన్నారు. విద్యార్థుల్లో క్రమ శిక్షణ అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతో పాటుగా సంస్కారం కూడా అలవడుతుందన్నారు. ప్రైవేటు విద్యాలయాల్లో అది ఉండదన్నారు. విద్య ప్రాధాన్యత, విలువ తెలుసు కనుకే నియోజకవర్గంలో ఏకీకృత పాఠశాల, విద్యాలయాల అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. రాజకీయాల కారణంగా ప్రస్తుతం సమాజం భ్రష్టుపట్టే పరిస్థితి ఏర్పడిందని, దీనిని సరిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ మొదటి నుండి తెలివైన విద్యార్థి అని, ఏది చెప్పినా క్రమశిక్షణతో చేసేవాడన్నారు. కృషి పట్టుదల ఉన్న వ్యక్తి కాబట్టే నేడు ఈ స్థానంలో నిలిచారన్నారు. ఇలాంటి శిష్యుడు తమకు ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, బాల్‌రాజ్ గౌడ్, విశ్రాంత ఉద్యోగులు సరాపు జగదీశ్వర్, రామారావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విద్య నేర్పిన సాయిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లి రావయ్యా.... గణపయ్యా

- ఉత్సాహంగా జల్ పల్లి చెరువులో గణేష్ నిమజ్జనం
- సీఐ రాఘవేందర్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసుల పటిష్ట బందోబస్తు
- సీసీ కెమెరాలతో నిరంతర నిఘా







**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):**
జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు... గణపతి బొప్పా మోరియా అంటూ నామ స్మరణలతో యువతీ,యువకుల ఆట పాటల నడుమ జల్ పల్లి పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనాలు ఆనందంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీ, మామిడిపల్లి, పహాడీ షరీఫ్, లక్ష్మీగూడా, తదితర ప్రాంతాల వినాయక విగ్రహాలను తొమ్మిది రోజులు ఎంతో నిష్టగా, భక్తి శ్రద్ధలతో పూజించిన భక్తులు గురువారం జల్ పల్లి చెరువులో నిమజ్జనాలకు తరలించారు. వాడవాడల కొలువుదీరిన గణనాథులకు మండపాల కమిటీ సభ్యులు, ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రత్యేక వాహనాల్లో ఊరేగింపు నిర్వహించారు. దారి పొడవునా గణనాధుల శోభాయాత్రలతో సందడి నెలకొంది. ఎక్కడ చూసిన డప్పుల దరువు, డిజేల హోరుతో చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యాలు చేశారు. జల్ పల్లి పెద్ద చెరువు సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై లక్ష్మయ్య భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, గట్టి నిఘా ఉంచారు. గణేష్ నిమజ్జన సందర్భంగా జల్ పల్లి చెరువు వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

మొదటిపేజీ తరువాయి...

ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం గణనాధుల నిమర్జనోత్సవం ను పురస్కరించుకొని ఉత్సవమండపాల ఎదుట లడ్డూ ప్రసాదవేలంను నిర్వహించారు. అనంతరం గణనాథులను భారీ ర్యాలీగా వాహనాలలో తరలించి గంగమ్మ ఓడికి చేర్చారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఆమనగల్లు సి.ఐ జానకిరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఐ వెంకటేష్,, సీతారామ్‌రెడ్డిలు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.. అదేవిధంగా ఆమనగల్లు సురసముద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లోని వివిధ చెరువులు కుంటలలో బొజ్జ గణపయ్యలను నిమజ్జనం చేశారు.

## శివాజి నగర్‌లో ఘనంగా అన్నదానం.....



**మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్ శివాజ నగర్‌లో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యువజన సంఘం గణేష్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేయగా పలువురు నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీ నాయకులు పాల్గొని భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా సమాజంలో స్నేహభావం, సానుభూతి మరియు సేవా భావాభావాన్ని పెంపోందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశ్ నిమజ్జనం



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): దోమ మండల వ్యాప్తంగా గణేశ్ నిమజ్జనాలు ఘనంగా జరుగుతున్నాయి. గత తొమ్మిది రోజులు భక్తులు పూజలు చేసిన గణనాథుడిని భక్తిశ్రద్ధలతో నిమజ్జనాలు చేస్తున్నారు. శుక్రవారం దోమ మండలపరిధిలో ని బాస్ పల్లి గ్రామంలో గ్రామస్తులు గణేశ్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తి పాటలతో ఆడుతూ పాడుతూ భజనలు చేస్తూ గ్రామంలో చేరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు.

# వికారాబాద్ బీజేపిలో మూడుముక్కలాట..!

- మూడు ముక్కలుగా కొనసాగుతున్న పార్టీ కార్యక్రమాలు
- జిల్లా అధ్యక్షుడిని నచ్చక, మెచ్చక దూరంగా ఉంటున్న సీనియర్‌నా యకులు
- వర్గ విబేధాలలో సతమతమవుతున్న పార్టీ కార్యకర్తలు



బసవేశ్వర చౌరస్తా వద్ద పాలాభిషేకం చేస్తున్న మాజీ జిల్లా అధ్యక్షులు సదానంద్ రెడ్డి వర్గం...



బీజేఆర్ చౌరస్తా వద్ద పాలాభిషేకం చేస్తున్న మాజీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి వర్గం..



మా శారధ ఆసుపత్రి ముందు పాలాభిషేకం చేస్తున్న జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి వర్గం..

**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):** వికారాబాద్ బీజేపి పార్టీలో మూడు ముక్కలాట కొనసాగుతుంది. గత కొన్ని ఏళ్లుగా కొనసాగుతన్న ఈ వర్గవిబేధాలు ప్రస్తుతం తారా స్థాయికి చేరాయి. జిల్లా పగ్గాలు కొప్పుల రాజశేఖర్ రెడ్డికి ఇచ్చినప్పటి నుండి గ్రూపు రాజకీయాలు ఇంకా పెరిగినట్లు తెలుస్తుంది. నువ్వెంత అంటే.. నువ్వెంత అనే విధంగా పార్టీ కార్యక్రమాలను వేరు వేరుగా చేపడుతున్నారు. జిల్లా అధ్యక్షుడిని నచ్చక, మెచ్చక సీనియర్ నాయకులు ఆయన చేసే ప్రతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. గత 15 రోజుల క్రితం వికారాబాద్‌కు వచ్చిన బీజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఇక్కడ ఉన్న పార్టీ క్యాడర్‌పై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. బీజేపి పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేధాలు రాష్ట్ర ముఖ్య నాయకుల వద్దకు తీసుకెళ్లిన ప్రయోజనం లేదని పార్టీ నాయకులు చెప్పుకోవడం విశేషం. అదేవిధంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈ మధ్య కాలంలో జిల్లా కమిటీని నియమించడంతో సీనియర్ నేతల మధ్య పూర్తిస్థాయిలో విభేదాలు బగ్గుమన్నాయి. ఈ నియమాకంపై రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆ నియమాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. వికారాబాద్ జిల్లాలో సీనియర్ నాయకులంతా అధ్యక్షులు చేపట్టే కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎవరి కార్యక్రమాలు వారు వేరు వేరుగా జరుపుకొని ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఇందులో మూడు గ్రూపులుగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ గ్రూపులకు నిదర్శనం శుక్రవారం జరిగిన కార్యక్రమం అని చెప్పవచ్చు. కేంద్ర ప్రభుతత్వం జీఎస్టీ తగ్గించిన సందర్భంగా వికారాబాద్ పట్టణంలో బీజేపి శ్రేణులు భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా వికారాబాద్‌లో బీజేపి నాయకులు మూడు వర్గాలుగా విడపోయి వేరు వేరు కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లి మా శారధ ఆసుపత్రి ముందు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి వర్గం, పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా వద్ద మాజీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, పట్టణంలోని బసవేశ్వర చౌరస్తా వద్ద మాజీ జిల్లా అధ్యక్షులు సదానంద్ రెడ్డి వర్గం నాయకులు వేరు వేరుగా పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించడంతో పార్టీలో ఉన్న వర్గ పోరు బట్టబయలైంది. ఇలా వికారాబాద్ బీజేపి పార్టీలో గ్రూపు రాజకీయాలు జోరందుకోవడంతో కింది స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా గ్రూపు రాజకీయాలు చేస్తే ఇంకా పార్టీ ఎప్పుడు బలోపేతం అవుతుందని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే .. గురువులు జీవితాన్ని ఇస్తారు...



మొదటిపేజీ తరువాయి...

దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి నివాళులు అర్పించారు.రాధాకృష్ణన్ గారు ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్‌గా కూడా పనిచేశారన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని గౌరవించి వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు.సమాజానికి ఉపయోగపడే విదంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులని, గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం కలిగిందన్నారు.సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని ఆయన పేర్కొన్నారు.విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని నేను, జిల్లా కలెక్టర్, యస్ పి, ఉన్నతాధికారులు అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమే అన్నారు. మాకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే జ్ఞానం, విలువలు అబ్బినవి,మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలన్నారు.విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుందని,ధనం ఉన్న వారికంటే విద్యావేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుందన్నారు. అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులేనని ఆయన తెలిపారు.ఈ ఏడాది బడ్జెట్లో 23 వేల 108 కోట్ల రూపాయలు కెటాయించారు.ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇవ్వడానికి టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో రాష్ట్రంలోని ITI లను Advanced Technology Centers గా అభివృద్ధి చేశారు. అందులో మన వికారాబాద్, మర్పల్లి %×ు×% లు కూడా ఉన్నాయి.పదేళ్ళ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచి,ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు.అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చాకనే మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు.గతంలో యూనివర్సిటీలకు వీసీలు లేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రజా ప్రభుత్వం వచ్చాక అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమించింది.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్టమొదటి సారి విద్యా కమిషన్ నియమించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసారు.



ఈవిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం అభివృద్ధికి, పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుంది.మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రజాప్రతినిధులుగా మా బాధ్యత, విద్యను నేర్పడం టీచర్ల బాధ్యత.ఈ రెండింటిని ఉపయోగించుకుని జీవితంలో అత్యున్నత శిఖరాలకు ఎదగడం విద్యార్థుల బాధ్యత.విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.వికారాబాద్ జిల్లాకు సంబంధించి ఉపాధ్యాయులు కష్టపడి వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను తీసుకురావాలని కోరారు.

రాష్ట్ర ఖజానా పరిస్థితులు మెరుగైన తరువాత ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అధ్యాపకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ....**గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు దగ్గరుండి చదువు చెప్పి పై చదువులకు ప్రోతహిస్తూ తల్లి తండ్రుల తర్వాత ఉపాధ్యాయుల దే బాధ్యత తీసుకున్తున్నరన్నారు.

**చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ....** డాక్టర్ సర్వే పల్లి రాధా కృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్ర పతి స్తాయి వరకు ఎదగడం లో ప్రత్యేక మైన స్తానం ఉపాధ్యాయుల దే నని, మాడల్ స్కూల్స్ మరియు గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

పరిగి శాసన సభ్యులు రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ. వికారాబాద్ జిల్లా లో ఉత్తమ ఉపద్యాయులుగా 50 మందికి సన్మానం అవార్డ్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. ఎస్సి, ఎస్ టి, బిసి, మైనార్టీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మార్పుకు ఉపాద్యాయులే మఖ్యమని, ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక, మరియు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యా శాఖ అధికారిని రేణుకా దేవి, మండల విద్యాదికారులు, ప్రదాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారులకు అపాయింట్మెంట్ లెటర్లు

### అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):**
వికారాబాద్ జిల్లా నుంచి గ్రామ పాలన అధికారులుగా ఎంపికైన వారికి శుక్రవారం నగరంలోని హైటెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో అపాయింట్మెంట్ ఆర్డర్లను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## రికార్డు స్థాయిలో గణపతి లడ్డు..

### 1.21 లక్షలకు వేలంలో దక్కించుకున్న బిఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి



**పూడూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):**
గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడికి గ్రామాలలో నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో వినాయక లడ్డు వేలంపాటలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి 1.21 లక్షలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. గ్రామాలలోని వినాయక మండపాల వద్ద వేలం పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మా గ్రామాన్ని సల్లగా సూడు స్వామి అంటూ స్వామివారికి మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. యువకులు మహిళలు ఆటపాటలతో కోలాటాలతో భజనలతో గణపయ్యను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు అనంతరం విభజన కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది.

# నిబంధనలు సామాన్యులకేన...? పోలీసులకు వర్తించవా.....?

**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 05):**
రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుండి ఓ పక్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దుతూ, మరోపక్క అభివృద్ధికి కోసం బాటలు వేస్తున్నారు. అసలే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో, రాష్ట్ర ఆదాయ మార్గాలని పెంచాలని ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో సంబంధిత రెవిన్యూ, మైన్స్ శాఖలకు పలుమార్లు సమీక్షలు నిర్వహిస్తూ, ఓ పక్క ప్రణాళిక రూపములో పాలన గాడిలో పెడుతూ అధికారుల పనితీరు మారుస్తూ వస్తున్నారు.కానీ రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాలను, అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారు. ముఖ్యంగా తన నియోజకవర్గ వెనుకబడ్డ ప్రాంతం కావడంతో అన్ని విధాల అభివృద్ధి చేయాలని లక్ష్యంతో భారీగా నిధులు కేటాయిస్తూ రోడ్లు, భవనాలు పలు అభివృద్ధి నిర్మాణాలకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తూ పలు శాఖల కార్యాలయాలు నూతన హంగులతో నిర్దిష్టంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మించాలని పది కాలాలపాటు చిరస్థాయిగా తన పేరు గుర్తుంచుకోవాలని లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. కానీ కింది స్థాయిలో దీనికి భిన్నంగా అధికారుల పనితీరు ఉంది. ఇది ఎక్కడో కాదు, సాక్షాత్తు తన సొంత నియోజకవర్గం లోని బొంరాస్ పేట్ మండల కేంద్రంలో పాత పోలీస్ స్టేషన్ వెనకాల మాడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి దాదాపు 3 కోట్ల రూపాయలు మంజూరు చేసి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ భవన నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించి బహిరంగ టెండర్ కు పిలుపునిచ్చింది, టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలు కలిగిన ఇసుకను వాడాలని నిబంధన ఉన్న నిబంధనలు తుంగలో తొక్కి లోకల్ గా దొరికే నాణ్యతలేని ఇసుకను వాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నూతన పోలీస్ స్టేషన్ కు ఇసుక సరఫరా చేయాలని సీఐ, ఎస్సై చెప్పారని, అక్రమ ఇసుక రవాణా దారులు పోలీసుల పేర్లు చెప్పి పట్టపగలే అక్రమ ఇసుక రవాణాకు గురువారం ఉదయం నుండి 20 ట్రాక్టర్లు తో రాత్రి వరకు అక్రమ ఇసుక రవాణా కొనసాగించారు. శుక్రవారం రోజు కూడా ఇసుక రవాణా కొనసాగించారు.పగలు రాత్రి అని తేడా లేకుండా ఇసుక రవాణా కు పాల్పడుతున్నారు. ఇదేంటని అక్రమ ఇసుక రవాణా దారులను స్థానికులు ప్రశ్నిస్తే పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు సీఐ, ఎస్సై చెప్పారని అందుకే తీసుకెళ్తున్నామని అక్రమ ఇసుక రవాణా దారులు చెప్పడంతో మండలవాసులు ఆశ్చర్యానికిగురవుతున్నారు. ఇదేంటి సామాన్యుడు తట్టెడు ఇసుక కావాలంటే పలు నిబంధనలు అడ్డొస్తాయి, కానీ పోలీసులకు మాత్రం ఇవేవీ వర్తించవు అని రీతిలో చట్టం చేతిలో ఉందని,చుట్టంలా వాడుకొని ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పోలీసులకు వర్తించవని రీతిలో వివారిస్తున్న పోలీసుల పనితీరు చూసి, మండల ప్రజలు విమర్శిస్తున్నారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికైనా ,ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణాలకైనా సంబంధిత కాంట్రాక్టర్ నిబంధన ప్రకారం రెవిన్యూ శాఖ నిర్ణయించినా రుసుము డబ్బులు ప్రభుత్వ ఖజానాకు జమ చేసి ఇసుక రవాణాకు అనుమతులు పొందాలి, కానీ బొంరాస్ పేట్‌లో మాత్రం దీనికి భిన్నంగా పోలీసుల పనితీరు ఉంటుంది. కాంట్రాక్టర్ తో కుమ్ముక్కై, జిల్లా బాస్ మెప్పు కోసమో కాంట్రాక్ట్ కు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల రక్షణ కొరకు పని చేయాల్సిన పోలీసులు కాంట్రాక్టర్ కొరకు పని చేయడం ఏంటని పోలీసులపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. చుట్టుపక్కల గ్రామాలకు బహిరంగ మార్కెట్లో ఒక్కో ట్రాక్టర్ లోకల్ గా దొరికే ఇసుక 4000/- నుండి 4500/- వరకు ఇసుకసురులు ఇసుకను అమ్ముకుంటారు. కానీ పోలీసులు పోలీస్ పవర్ తో తెలివిగా రెవెన్యూ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, 2600/-రూపాయలకు ఒక ట్రాక్టర్ చొప్పున కాంట్రాక్టర్ మీద ప్రేమతో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఇసుక సరఫరా చేయిస్తున్నారు అంటే పోలీసుల పనితీరు ఇక్కడే అర్థం చేసుకోవచ్చు, అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.మమ్మల్ని అడిగేది ఎవరు ఆపేదెవరు, అని ఇష్ట రీతిలో పోలీస్ వ్యవహరిస్తున్న తీరును చూసి ఏ నోట చూసిన ఇదే మాట చర్చించుకుంటున్నారు. స్టేషన్ నిర్మాణం పేరుతో మాంతిపూర్ గ్రామం నుండి గ్రామంలోని 20 ట్రాక్టర్లతో పట్టపగలే అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు. సామాన్యులు ఎవరైనా వాగులో నుంచి ఒక ట్రాక్టర్ ఇసుక తరలిస్తే ఇదే



పోలీసులు నిబంధనల పేరుతో వేధించి కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతారు, కానీ వీరి చేతిలో చట్టం ఉందని చట్టాన్ని చుట్టంల వాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇది అదునుగా భావించి ఇసుక అక్రమ రవాణా దారులు రెచ్చిపోయి యదేచ్ఛగా చుట్టుపక్కల గ్రామాలకు సైతం 4 వేల నుండి 4500 అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వీటితోపాటు బొంరాస్ పేట్ పరిసరాల్లోని రైతుల పొలాలలో ఇసుక డంపులుగా పోసి జెసిబి లతో, అర్ధరాత్రి లారీలలో నింపి పరిగి, కొడంగల్, వికారాబాద్ తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే పోలీసుల పనితీరు చూసి అధికార పార్టీ నాయకులు సైతం ఆశ్చర్యపోతున్నారు. ఇలాగే కొనసాగితే మ పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కొందరు నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే ఇలా ఉంటే జిల్లాలో, మిగతా ప్రాంతాల్లో పోలీసుల పనితీరు ఏవిధంగా ఉంటుందని ప్రతిపక్షాలు ఆశ్చర్యంవ్యక్తం చేస్తున్నారు. ఇటి విషయమై స్థానిక ఎమ్మార్వో పద్మావతిని వివరణ కోరగా, పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకై ఇసుక అనుమతుల కొరకు 6000/- రూపాయలు డిడి మాత్రమే చెల్లించారన్నారు, కానీ వాళ్లు చెల్లించిన డబ్బులకు 10/- ట్రాక్టర్ల ఇసుకకు శనివారం రోజుకు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని వారికి బుధవారం రోజు తెలియజేశామని,శుక్రవారం మేము ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆమె తెలియజేశారు. ఇదే విషయమై స్థానిక ఎస్సై బాల వెంకటరమణ ను వివరణ కోరగా పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు ప్రభుత్వ బిల్డింగ్ అని చెప్పడం హాస్యాస్పదం. ఇట్టి సంఘటన పై ఉన్నత అధికారులు, జిల్లా పోలీస్ బాస్ రియాక్షన్ వ్యవహార శైలి ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# ప్రతి విద్యార్థి గురువులను పూజించాలి

● ఏసీపీ కిషన్‌గౌడ్ ● కస్తూర్బాగాంధీ పాఠశాలలో

## నోటుబుక్స్, బిస్కెట్స్ అందించిన మాలతికృష్ణారెడ్డి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)ః**
ప్రతి విద్యార్థి గురువులను పూజించాలని చేవెళ్ల ఏసీపీ కిషన్‌గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు నోట్ బుక్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఏసీపీ కిషన్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ.... మన జీవితంలో తల్లిదండ్రుల.... తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదేనన్నారు. వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారన్నారు. ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదన్నారు. వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందన్నారు. వారి వల్లే మన భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఈరోజు మన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజని వెల్లడించారు. అనంతరం చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి మాట్లాడుతూ.... దేశ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందని సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారని, ఆయన ఎన్నో గొప్ప రచనలతో, మాటలతో ఆయన దేశంలోని ప్రజలను ప్రభావితం చేశారని ఈసందర్భంగా గుర్తు చేశారు. మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తుకై శ్రమించమని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఇంట్లో తల్లిదండ్రులు తర్వాత... గురువులే ప్రముఖ పాత్రను పోషిస్తారు. మంచి, చెడు చెప్పి.... బతుకు బండిని లాగేందుకు




అవసరమైన విషయాలను బోధిస్తారు. కొన్నిసార్లు తిట్టి....కొన్ని బుజ్జగించి పాఠాలు నేర్పిస్తారని తెలిపారు. ఈసమాజంలో మన పాత్ర ఏమిటో తెలియజేసి ఓ మంచి మనిషిగా తీర్చిదిద్దుతారని వివరించారు. అదేవిధంగా సమాజంలో మంచి పౌరులని తీర్చిదిద్దే గొప్ప బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తారు. అందుకే సమాజంలో వారి పట్ల ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉంటాయన్నారు. తమకు ఓనమాలు నేర్పించిన గురువులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు.

### సమస్యలు పరిష్కరించేందుకు కృషి

కస్తూర్బాగాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య,ప్లే గ్రౌండ్ లేదని చెప్పారు. త్వరలోనే మంచినీటి సమస్యను, ప్లే గ్రౌండ్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాను హామీ ఇచ్చారు. చిల్డ్రన్స్ పార్కును కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వారి వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్నగారి లక్ష్మారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, కస్తూర్బాగాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు.

# గురుకుల విద్యార్థిపై గుర్తుతెలియని విద్యార్థులు దాడికి యత్నం

**కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 5):** గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థిపై గుర్తు తెలియని విద్యార్థులు దాడికి యత్నిం చిన సంఘటన మండల కేంద్రంలోని టిజిఎస్డబ్ల్యు పాఠశాలలో జరిగింది. బాధిత విద్యార్థి, పోలీసుల కథనం మేరకు... మండల పరిధిలోని పాత ఆగిర్యాలలోని గట్టియా తాండకు చెందిన పాత్లావత్ తరుణ్ (11) గురుకుల పాఠశా లలో 7వ తరగతి చదువు తున్నాడు. ప్రతిరోజు లాగే బుధవారం రాత్రి 7వ తరగతి గదిలో తమ తరగతి విద్యార్థుల తో కలిసి నిద్రించాడు. గురువారం తెల్లవా రు జామున గుర్తు తెలియని ఇద్దరు విద్యార్థులు తరుణ్ పడుకున్న స్థలం వద్దకు వచ్చి, తరుణ్ నోట్లో పేపర్ కుక్కి, కాళ్లు, చేతులపై పెన్ను లేదా పెన్సిల్‌తో గీకారని, ఈ విషయం గురించి ఎవరికైనా తెలిపితే మళ్లీ ఇలాగే చేస్తామని తనను బెదిరిం చారని తరుణ్ తెలిపారు. ఈ విషయం గురించి గురువారం ఉదయం 8 గంటల సమయంలో ప్రార్థన పూర్తి అయ్యాకా, ఉపాధ్యాయులకు తరుణ్ తెలుపడంతో, వారు తరుణ్ తండ్రి రమేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ విషయమై తరుణ్ తల్లి కవిత శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.


తరుణ్ కాలుపై గాయాలు

# శోభాయమానంగా గణేష్ శోభయాత్ర

● కొత్తూరులో 75 వేలకు లడ్డూ ప్రసాదం

## దక్కించుకున్న చెన్నకేశ్వర్

**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):**
తొమ్మిది రోజులు భక్తుల మధ్య ఘనంగా పూజలు అందుకుని గణేష్ నిమజ్జనం కార్యక్రమం శోభాయనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో గణేష్ శోభయాత్ర కోలాహాలంగా నిర్వహించారు. భక్తి పాటలతో భజనలు, మహిళలు కోలాటాలు, డీజే సౌండ్‌లో యువకులు నృత్యాతలతో గ ణనాయకుల విగ్రహాలను గంగమ్మ చెంతకు తీసుకెళ్ళారు. కొత్తూరు గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ, ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ ప్రసాద వేలం పాటలో మీగడ చెన్నకేశ్వర్ 75 వేలకు దక్కించుకున్నారు. ఈసందర్భంగా చెన్నకేశ్వర్ మాట్లాడుతూ.. నవరాత్రులు పవిత్రంగా పూజలు అందుకున్న వినాయకుని మహాప్రసాదం లడ్డూ దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలందరు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని భగవంతుని ఆకాంక్షించారు. కార్యక్రమంలోగ్రామ పెద్దలు పల్లె యాదయ్య, కమ్మరి పెంటయ్య,తోకల దశరథ గౌడ్, ఆనేగౌని యాదగిరి గౌడ్, పల్లె కృష్ణ గౌడ్,టి.నర్సింహ గౌడ్,అక్కెన పల్లి శ్రీనివాస్, మండల కృష్ణ, బాబుగౌడ్,టి. శ్రీనివాస్,ఎం.దర్శన్, కె.ప్రభాకర్, జ్ఞానేశ్వర్, కుమార్, ఎం.శ్రీకాంత్, డి.శ్రీకాంత్, యాదగిరి,శ్రవణ్ కుమార్, రాజేష్, శేఖర్‌రెడ్డి, శివప్రసా ద్, హరీష్, హరి, కార్తిక్, మల్లేష్, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

★ కొత్తూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూ ప్రసాదం దయ్యాల శేఖర్ 32 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో


ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

దయ్యాల శ్రీకాంత్, రాజు, పరమేష్, దేవేందర్, విజయ్, రవితేజ, అనిల్, మధు, శ్రీకాంత్, పర్వతాలు,తిరుపతి, చిన్నమూతి అంజయ్య పాల్గొన్నారు.

★ దాతికింద గణేష్ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన లడ్డూ ప్రసాదంలో వేలం పాటలో మీగడ సుదర్శన్ 20 వేల రూపాయలకు అందుకున్నారు. కార్యక్రమంలో కాసోజు జ్ఞానేశ్వర్, సతీష్ చారీ, మీగడ చెన్నకేశ్వర్, దయ్యాల అనిల్, శివప్రసాద్,పృథ్వి తదితరలు పాల్గొన్నారు.

★ శివాజీ కాలనీలో వినాయక లడ్డూ 35 వేలకు దయ్యాల దశరథ కైవసం చేసుకున్నారు. మల్లేష్, జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, శ్రీనివాస్, రవి, చెన్నకేశ్వర్, వీరేష్, నత్తి మణి, రాజు, ప్రకాష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# మల్కాపూర్ మైనార్టీ బస్తీలో మంచినీటి సమస్య పరిష్కారం


బోరు మోటారు ప్రారంభిస్తున్న మైనార్టీ నాయకులు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)ః**
చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ మైనార్టీ బస్తీలో చేవెళ్ల సొసైటి చైర్మన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి మంచినీటి సమస్య పరిష్కరించారు. కొన్ని రోజులుగా నీటి సమస్య నెలకొందని స్థానికులు వారి దృష్టికి తీసుకురాగా సొంత నిధులతో కొత్తగా బోరు వేయించి మోటారు బిగించారు. శుక్రవారం మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా మోటారు ఆన్ చేసి సరఫరా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్, మకుదుం, ఇక్రమ్, జాఫర్, ఉమర్, యూసుఫ్, మజర్, జమీల్, ఫరూఖ్ తదితరులు ఉన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):** తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన కానుగుల మల్లయ్య శుక్రవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మృతి చెందారు. మల్లయ్య మృతి విషయం తెలుసుకున్న దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ తక్షణ సహాయంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా రామకృష్ణ పురం గ్రామానికి చెందిన శతాబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్‌రెడ్డి మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4వేల రూపాయలు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి 3వేల రూపాయల అర్థిక సహాయాన్ని మృతుడు కానుగుల మల్లయ్య కుమారులు కానుగుల శ్రీరాములు, కానుగుల కుమార్, కానుగుల యాదయ్యకు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు కానుగుల రవి, రాజమోని శంకర్, పులిజాల కృష్ణయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంఘపన్న జన్మదిన వేడుకలు.....

మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5)ః
మనికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘపన్న పుట్టిన రోజు సందర్భంగా మణికొండ బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓ అప్షన్ మెంబర్ జై.సిద్దప్ప, బిజెపి పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మున్సిపల్ జనరల్ సెక్రటరి శివరాంరెడ్డి, వైస్ ప్రసిడెంట్ రాజేశ్, శ్రీనివాస్ పుప్పాల, మణికొండ బండి సంజయ్ , మూర్తి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో మానసిక ప్రశాంతత : పట్నం మహేందర్ రెడ్డి

- **బోధి స్కూల్ ఆఫ్ యోగ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం**






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 5):** శామీర్పేట మండలంలోని అలంకృత రిసార్ట్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బోధి స్కూల్ ఆఫ్ యోగ జాతీయస్థాయి అవార్డుల ప్రదానోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు.

ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన 200 మంది యోగ ప్రతిభావంతులు ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో మిస్ ఇండియా రష్మిక, ఆధ్యాత్మిక వేత్తలు గౌరీ రొక్కం, సత్యవాణి, బోధి యోగ స్కూల్ ఫౌండర్ అశోక్, సలహాదారు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు:

"అనునిత్యం బిజీగా ఉండే జీవితంలో ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యం కోసం యోగ ఎంతో అవసరం. విద్యార్థులు, యువతతోపాటు ఉద్యోగులు, ఐఏఎస్, ఐపీఎస్ స్థాయిలో ఉన్నవారూ యోగను సాధన చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు. యోగ ప్రాచీన భారత సంస్కృతి, సంప్రదాయంలో ఒక భాగం. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీ యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి చాటారు."

"అవార్డు గ్రహీతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శిక్షకులు యోగాను మరింత విస్తృతంగా కులమతాలకు అతీతంగా, ప్రాంతాలను దాటి ప్రచారం చేసి మానవాళికి మేలు చేయాలి" అని పట్నం మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# దేవరయాంజాల్‌లో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా...

- **లడ్డూ వేలం రూ.1.20 లక్షలకు దక్కింది**
- **శోభాయాత్ర ఆకట్టుకుంది**

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):**

తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ ప్రైమరీ స్కూల్ వద్ద ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం రోజు నిర్వహించిన లడ్డూ వేలంలో కట్ట బల్వంత్ రెడ్డి రూ.1,20,000 చెల్లించి లడ్డూను సొంతం చేసుకున్నారు. ప్రతి సంవత్సరం రాత్రి నిర్వహించే కార్యక్రమం ఈసారి ఉదయం నుంచే గ్రామ ప్రధాన వీధులపై శోభాయాత్రగా నిర్వహించబడింది. పలు సాంస్కృతిక ప్రదర్శనలు గ్రామస్తులను అలరించాయి. చివరగా వినాయకుని నిమజ్జనం భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ, అల్వాల్ సొసైటీ డైరెక్టర్ నాలుక యాదగిరి, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, దేవరయాంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,



తూంకుంట మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పట్నం నర్సింహా రెడ్డి, రామాలయం ధర్మకర్త భీమిడి సంజీవ్ రెడ్డి, తూంకుంట జగదీష్ గౌడ్, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, డాక్టర్ సింగం రామరావు పాల్గొన్నారు.

అలాగే స్థానిక నాయకులు, భక్తులు పీసరి కృష్ణారెడ్డి, మేటే బాలయ్య, కట్ట ముత్యంరెడ్డి, నాగిరెడ్డి శంకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రంగప్పగారి నాగరాజు, భీమిడి మహిపాల్ రెడ్డి, కట్ట శశిధర్ రెడ్డి తదితరులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఇగ్ నైట్ వింగ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దేముల్ హన్‌మాన్ దేవాలయ లడ్డును రూ.2లక్షల 55 వేలకు ... దక్కించుకున్న ధారాసింగ్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):**

తోమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న బోజ్జ గణపయ్య లడ్లను గురువారం రాత్రి పలు ప్రాంతాలల్లో జరిగిన నిమర్జన కార్యక్రమంలో పలువురు భక్తులు వేలం పాటల్లో పోటి పడి లడ్డును దక్కించుకున్నారు. పెద్దేముల్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన వినాయక లడ్డుకు మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి, పెద్దేముల్ గ్రామ వేధ పండితులు గుడాచారీ పంతులు , తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, పెద్దేముల్ యువ నాయకుడు చిట్టెపు ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళ సంఘం మాజీ అధ్యక్షురాలు శోభరాణి,యస్. నరేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యన్. ఎల్లారెడ్డి, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవి శంకర్ ,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్, వ్యాపార వేత పెండ్యాల కోటి తో పాటు పలువురు భక్తులు పూజలు అందుకున్న లడ్డు పోటి పడి వేళంలో పాల్గోన్నారు. చివరి సమయంలో పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్ రూ. 2లక్షల 55వేలకు వేళం పాడి లడ్డును దక్కించుకున్నారు. అదే విధంగా గాంధీనగర్‌లో - చిట్టెపు శ్రీకాంత్‌రెడ్డి రూ.52వేలకు, శంభులింగేశ్వర దేవాలయంలో మూల వెంకటరెడ్డి రూ.50వేలకు ,శివాజీ నగర్‌లో - రూ.55 వేలకు మారేపల్లి కృష్ణయ్య, బీసీ కాలనిలో రూ.51 వేలకు ఈడ్గీ ఆశోక్ గౌడ్‌తో పాటు పలు వార్డులు, పలు గ్రామాలల్లో భక్తులు వేలం పాటల్లో పాల్గోని తోమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణపయ్య లడ్డును దక్కించుకున్నారు. ప్రతి ఏటా ప్రతిష్టించిన లడ్డులకు భలే డిమాండ్ పెరుగుతుందని పలు గ్రామాల ప్రజలు , భక్తులు తెలియచేశారు. తోమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణపయ్య లడ్డును తీసుకున్న వారికి వ్యావారం, వ్యవసాయంతో పాటు అన్ని విధాల బాగుంటుందని పురోహితులు చెబుతున్నారు.





# ఘనంగా మాణిక్ రావు జయంతి

- **మాణిక్ రావు సేవలు మరువ లేనివి**
- **ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ వెల్లడి**



**తాండూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 5):** మాజీ మంత్రి స్వర్గీయ ఎం. మాణిక్ రావు చేసిన సేవలు మరువ లేనివి అని ఆయన తనయుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ ఎం. రమేష్ మహారాజ్ పేర్కొన్నారు. మాణిక్ రావు 95వ జయంతి వేడుకలను తాండూరు టౌన్ లో నిర్వహించారు.పట్టణంలోని చించొల్లి రోడ్ మార్గంలో ఉన్న మాణిక్ రావు విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా రమేష్ మహారాజ్ మాట్లాడుతూ మాణిక్ రావు తాండూరు ప్రాంతం అభివృద్ధి కి గతంలో ఎంతో చేశారు అని, ముఖ్యంగా బీసీ లకోసం కృషి చేశారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, పురుషోత్తం రావు, దారసింగ్, ఉత్తమ్ చందు, జనార్ధన్ రెడ్డి, సాయిపూర్ నర్సిములు, అభిబ్ లాల, సర్దార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంగూడ పాఠశాలలో ఘనంగా... ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా MPPS కరీంగూడ పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కీసర మండల విద్యాధికారి ఎం. జమదగ్ని, కీసర స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం వంగేటి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శ్రీధర్, కాంప్లెక్స్ సెక్రటరీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పి. సుధాకర్, శరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

### మురారిపల్లి గణనాథుడి లడ్డూ లక్షా నలభై ఐదు వేలకు...

# భూమి రెడ్డి చిన్న బాల్ రెడ్డి సొంతం



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):**

అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మురారిపల్లిలో రవి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పూజల అనంతరం గురువారం రాత్రి నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గణనాథుడి లడ్డూ భారి ధర పలికింది.

వేలం పాటలో లడ్డూ రూ.1,45,000కు భూమి రెడ్డి చిన్న బాల్ రెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలువా తో సత్కరించి లడ్డూను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం గణనాథుడి కృప ఆయన కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. కమిటీ సభ్యులు భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా నిలువాలి

## – గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు తుమ్మ రమేష్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాపాయస్థితి నుండి కాపాడడంలో కీలకభూమిక పోశించే ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు ప్రభుత్వం అండగా నిలువాలని తలకొండపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు తుమ్మ రమేష్ కోరారు. గ్రామీణ వైద్యులందరికి ప్రభుత్వపరంగా ప్రత్యేక శిక్షణ ఇప్పించి గౌరవ భృతిని అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవచూపాలని ఆయన పేర్కొన్నారు.

తలకొండపల్లి మండల పరిధిలోని దేవకి గార్డెన్‌లో శుక్రవారం మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహి ంచారు. గ్రామిణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేసే ఆర్ఎంపిలు, పిఎంపిలు హాజరుకాగా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు తుమ్మ రమేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షులుగా తుమ్మ రమేష్, ఉపాధ్యక్షులుగా బుర్ర పాండు, ప్రధాన కార్యదర్శి మానేమోని శివకృష్ణ, కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, ప్రచార కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి శివకుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్, జగన్, మాణిక్యం, గౌరవాధ్యక్షులుగా రవి, ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని గ్రామీణ వైద్యులంతా శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న గ్రామిణ వైద్యులందరికీ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలు పనిచేస్తున్న గ్రామిణ వైద్యులు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గ ఎన్నికలో గ్రామీణ వైద్యులు, సంఘం నూతన అధ్యక్షులు

# గంగమ్మ ఒడికి గణపయ్య

● గణేష్ లడ్డూ దక్కించుకున్న భక్తులు ● కన్నుల పండువగా గణపయ్య నిమజ్జనం


లడ్డూ దక్కించుకున్న భక్తులు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)**: జై బోలో గణేష్ మహారాజ్‌కి జై.... గణపతి బప్పా మోరియా అంటూ మండలంలో వినాయక నిమజ్జన కార్యక్రమం కన్నులపండువగా జరిగాయి. చేవెళ్లలోని ఆయా కాలనీలో ప్రతిష్ఠించిన గణపయ్య నిమజ్జనం కార్యక్రమం గురువారం రాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అంగరంగావైభవంగా శోభాయాత్ర నిర్వహించి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి పుష్కరిణీలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. 9 రోజుల పాటు పూజలందుకున్న విఘ్నేశ్వరుని ప్రసాదాన్ని దక్కించుకునేందుకు భక్తులు లడ్డూ వేలం పాటలో పోటీ పడ్డారు.

చేవెళ్ల రజక నగర్ కాలనీ ప్రసాదం మిత్ర సేన గ్రూప్ సభ్యులు జంగన్నోళ్ల బాలకృష్ణ, ఎంకమ్మోళ్ల ప్రశాంత్, చెన్నాయోళ్ల కృష్ణ, ఊరెళ్ల కరుణాకర్, మంగలి రఘు, మంగలి రవి రూ.3లక్షల50వేలు, హౌసింగ్‌బోర్డు కాలనీ వినాయక లడ్డు కెఎస్ఆర్ గ్రూప్ రూ.3లక్షలు, మల్లికార్జున్ నగర్ కాలనీ లడ్డు శేఖర్ యాదవ్ గ్రూప్ సభ్యులు రూ.2లక్షల65వేలు, చేవెళ్ల అంబేద్కర్ నగర్ కాలనీ గణేష్ లడ్డూ బ్యాగరి రామకృష్ణ బ్రదర్స్ రూ.1లక్ష55వేలు, భగత్‌సింగ్ నగర్ లడ్డు బుగ్గన్నోళ్ల నర్సింలు రూ.1లక్ష12వేలు, అంబేద్కర్‌నగర్ కాలనీ(పోచమ్మగుడి) లడ్డు కొజ్జెంకి దుర్గాప్రసాద్ రూ.1లక్ష, ఇబ్రహీంపల్లి వినాయక లడ్డు ఎన్ను రేవంత్‌రెడ్డి రూ.50వేలు, చంద్రారెడ్డి నగర్ లడ్డు ఫణిందర్‌గౌడ్ రూ.47వేల501 దక్కించుకున్నారు.

వినాయక నిమజ్జన ఊరేగింపులో పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మండల యూత్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు బురాన్ విఠలయ్య, భక్తులు తదితరులు ఉన్నారు.


నిమజ్జన కార్యక్రమంలో మహిళలు, భక్తులు

# రూ.1లక్షా 16వేలకుఎస్ఆర్ నగర్ కాలనీ లడ్డూ

## మంచన్‌పల్లి ప్రియాంక రమేశ్ గౌడ్ సొంతం


వేలంపాటలో వినాయక లడ్డూ దక్కించుకున్న ప్రియాంక రమేశ్ గౌడ్ దంపతులు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 05): షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డులో గల ఎస్ఆర్‌నగర్ కాలనీలోని పార్క్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిమజ్జన వేడుకల్లో బాగంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూ లక్షా పదహారు వేల రూపాయల ధర పలికింది. పట్టణంలోని మల్లికార్జున కాలనీకి చెందిన మంచన్‌పల్లి ప్రియాంక రమేశ్ గౌడ్ వేలంపాటలో పాల్గొని రూ.1లక్షా 16 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. భగవంతుడి కృపా కటాక్షాలతో అందరూ ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మహేశ్, సతీష్, సంజీవ్‌రెడ్డి, అశోక్, ప్రతాప్‌రెడ్డి, నందు, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, మల్లికార్జునప్ప, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దంపతులను సన్మానిస్తున్న వినాయక మండప నిర్వాహకులు

### విధులకు ఆటంకం కలిగిస్తే

# కఠినచర్యలు తప్పవు

● ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్



**ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)**: పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించేవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ వద్ద గురువారం మధ్యరాత్రి విధి నిర్వాహణలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన కోనాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను శుక్రవారం రిమాండ్ తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4న మధ్యరాత్రి ఆమనగల్లు ఎస్.బి కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా మండలంలోని కోనాపూర్ గేట్ వద్ద అదే గ్రామానికి చెందిన వినయ్, శివలు త్రాగిన మైకంలో ఎస్‌బి కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. ఎస్.బి కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్.ఐ వెంకటేష్ వివరించారు.

# కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)**:
కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తలకొండపల్లి మండలం జూలపల్లిగ్రామంలో చోటుచేసుకుంది. తలకొండపల్లి ఎస్.ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం జూలపల్లి గ్రామానికి చెందిన ఇంద్రకంటి నర్సింహ్మా (45)కి గత 20 సంవత్సరాల క్రితం పద్మతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. వీరిరువురికి గత కొన్ని సంవత్సరాలుగా సంసార విషయంలో తరుచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం భార్య పద్మతో గొడవ జరగడంతో జీవితంపై విరక్తి చెంది సాయంత్రం 05 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పు ఇనుప రాడుకు ఇంద్రకంటి నర్సింహ్మా ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్.ఐ శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు మృతుడి సోదరుడి కుమారుడు ఇంద్రగంటి శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మృతి చెందిన ఇంద్రకంటి నర్సింహ్మా (ఫైల్ ఫోటో)

# కాంగ్రెస్ సీనియర్‌నేత జిల్లెల రాంరెడ్డికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)**: నందిగామ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్‌నేత జిల్లెల రాంరెడ్డి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడు తూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుం టున్నారు. ఈమేర కు విషయం తెలుసుకున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి శుక్రవా రం నందిగామకు చేరుకొని రాంరెడ్డిని పరామర్శించి అస్వస్థతకు కారణాలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి కుటుంబసభ్యులతో యోగక్షేమాలు అడిగి కొద్దిసేపు ముచ్చటించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వెంట నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.


కాంగ్రెస్ సీనియర్ నేతను పరామర్శించి కుటుంబీకులతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

# ఉపాధ్యాయ దినోత్సవం.. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి నివాళి

### కీసరలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం





కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):

కీసరలో పి ఆర్ టి యు – టి.ఎస్. సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, పాలొన్న ఏఐఎఫ్‌టిఓ సెక్రటరీ జనరల్ సి.ఎల్. రోస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి జమదగ్ని, మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు యాదగిరి, శ్రీనివాస్, సుభాష్, బాలకృష్ణ, జిల్లా బాధ్యులు మల్లికార్జున్ రావు, విజయలక్ష్మి, జ్యోతి, నౌషీర్, శ్రీనివాస్ బాబు, వెంకటరెడ్డి, రవీందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తరువాత, కీసర మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఎస్.ఏ. గణితం విభాగానికి చెందిన చంద్రారెడ్డి, ఎస్.ఏ. తెలుగు విభాగానికి చెందిన బిక్షపతి, ఎస్.జీ.టి సంతోషమ్మ, ఎస్.జీ.టి శశిరేఖ, ఎస్.జీ.టి అనురాధలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ – "ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. కొత్త తరాన్ని జ్ఞానం, నైతిక విలువలతో తీర్చిదిద్దడం వారి భుజస్కంధాలపై ఉన్న గొప్ప బాధ్యత. ప్రభుత్వ విధానాలు, సంఘం కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత కలిసినప్పుడే విద్యారంగం మరింత అభివృద్ధి చెందుతుంది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందించడం గర్వకారణం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జీ. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సుధాకర్, విజయశ్రీ, ఇందిరా, కళావతి, గోపాల్, ముత్యం స్వామి, అశోక్, సీనియర్ సంఘ నాయకులు రవీంచద్రశేఖర్, వెంకటేష్ సహా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిఎస్టీ తగ్గించి పేద ప్రజలకు గిఫ్ట్ ఇచ్చిన కేంద్రం...

### బీజేపీ కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):** పేద ప్రజలకు వినియోగించే వస్తువులకు జిఎస్టీ తగ్గించి కేంద్ర బీజేపీ ప్రభుత్వం గిఫ్ట్ ఇచ్చిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి అన్నారు.జిఎస్టీ తగ్గింపు నిర్ణయంతో పేద మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంచుకోవడానికి దోహద పడుతుందన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంఆర్ పి చౌరస్తా వద్ద వికారాబాద్ బీజేపీ మండల శాఖ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి మాట్లాడుతూ.... సామాన్యులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మోడీ ప్రభుత్వం జిఎస్టీని తగ్గింపు చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశారు.పలు స్లాబ్‌లుగా ఉన్న జిఎస్టీని రెండు స్లాబ్‌లుగా మార్చడం ఎంతో మంచిదన్నారు.అదే విదంగా కొన్ని వస్తువుల మీద ఉన్న జిఎస్టీని మొత్తం తీసివేసిందన్నారు.జిఎస్టీ తగ్గించడం వల్ల బడుగు బలహీన వర్గాలను ఉన్నత స్థితిలోకి తీసుకురావడం కోసం ఉపయోగపడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ముఖ్యమని అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తున్నారని అన్నారు. సామాన్య ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక విప్లవత్మకమైన మార్పులు తీసుకువచ్చింది పీఎం నరేంద్ర మోడీ అని తెలిపారు.అదే విధంగా తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని,స్థానిక సంస్థ ఎన్నికలో బీజేపీని గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ బస్వలింగం,మాజీ కౌన్సిలర్ శ్రీదేవి, మాజీ సర్పంచులు విజయ్ రాజు,వెంకటయ్య,బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ ,శ్రీశైలం, మండల కార్యదర్శులు యాదగిరి, మహిపాల్, వివిధ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి



- ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ
- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి. ఆనంద్ మాదిగ

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):** ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, వికలాంగుల హక్కుల పోరాట సమితి,వికారాబాద్ జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోనీ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ పాల్గొన్నారు.

అనంతరం జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ టైమ్ లో ఇచ్చిన హామీ వికలాంగులకు 6వేలు, వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 4వేలు పెన్షన్ వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడిచిన పెన్షన్ హామీ ఇంకా నెరవేర్చలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వికలాంగు ల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బారి మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంపు పై నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో బారి ఉద్యమాలకు పిలుపునిస్థమనీ ఎమ్మార్పీఎస్ ప్రభుత్వన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ స్లాబులు తగ్గించినందుకు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

- బిజెపి వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు



**వికారాబాద్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 05):** మధ్యతరగతి కుటుంబాలు, వ్యవసాయేతర రైతుల జీవితాలలో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో మోదీప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం తీసుకుందని బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు పేర్కొన్నారు. వికారాబాద్‌పట్టణ అధ్యక్షురాలు శిరీష ఆధ్వర్యంలో జీఎస్టీ స్లాబులుతగ్గించినందుకు రామయ్యగూడ, బీజేఆర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....దీపావళికి ఇది నిజమైన బహుమతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, రాములు, జిల్లా కార్యదర్శి బూసా శ్రీకాంత్, జిల్లా కోశాధికారి పోకల సతీష్, రైల్వే DRUCC సభ్యుడు నరోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు ప్యాట శంకర్,యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఉప్పు అమర్ నాథ్,వెంకట్, పట్టణ ఉపాధ్యక్షులు అశోక్, లక్ష్మారెడ్డి, పట్టణకార్యదర్శి ప్రీతం గౌడ్, పట్టణ కోశాధికారి రామ్మోహన్, భూత్ అధ్యక్షులు సంతోష్, శ్రీకాంత్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడ శివ యూత్ వినాయకుని మండపంలో మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రత్యేక పూజలు

- లడ్డు వేళంలో 50వేల రూపాయలకు సాయి కుమార్ లడ్డును కైవసం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 05) :** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శివా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి గురువారం సాయంత్రం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లడ్డు, పూలు పండ్లు, శాలువాకు వేళం పాట నిర్వహించారు. ఈ వేళం పాటలో 50వేల రూపాయలకు సాయి కుమార్ లడ్డును దక్కించుకోగా, పాషం లక్ష్మణ్ యాదవ్ 11వేల రూపాయలకు పండ్లు పూలు దక్కించుకున్నారు. దిగంబర్ శాలువాను 9వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నర్సింహా గౌడ్, నాయకులు జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఉసికే రాఘవేందర్ రెడ్డి, శివ యూత్ సభ్యులు పాషం లక్ష్మణ్ యాదవ్, కనకేష్, సూర్య, రాథోడ్, రవీందర్ నాయక్, వినోద్, దిగంబర్, నర్సింగ్, శ్రీను, భాస్కర్, విగ్నేష్, మహేందర్, చింటూ, డేవిడ్, వెంకట్, ఆకాష్, కరణ్, సత్యనారాయణ, విజయ్, రాజా, సుమన్, రాకేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక స్వామి నిమజ్జనం



**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):** దోమ మండల కేంద్రంలో తొమ్మిది రోజుల గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణపతి నిమర్జనం ఘనంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు జోషి గణేష్ పూజ భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు. పూజా కార్యక్రమంలో కావలి శ్రీనివాస్ వినాయక స్వామి విగ్రహ ప్రదాత పూలమాల ధరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జోషి గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివ కుమార్ రెడ్డి, శ్రీశైలం, శ్రీకాంత్, నవీన్, నరేష్, శ్రీకర్, ప్రశాంత్, భక్తుల తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో కొట్టుకపోయిన కల్వర్టు...

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు



**మోమిన్ పేట్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని ఎన్కతల గ్రామ విరాట్ హనుమాన్ జదిగల వాగు పూర్తిగా కొట్టుకపోవడంతో రైతులు, గంగారం వెళ్లే బాటసారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామ శివారులో జదిగల వాగు వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకపోవడంతో గ్రామానికి చెందిన 60 మంది రైతులు, గంగారం వెళ్లే బాట సారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. కల్వర్టు మీదుగా 60 మంది రైతులు తమ పంట పొలాల్లో కూరగాయ పంటలు, వరి, పత్తి, ఇతర పంటలతో సాగు చేస్తున్నడంతో రాకపోకలతో తీవ్ర ఇబ్బందిగా మారింది భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించిన అధికారులు కల్వర్టు వైపు కన్నెత్తి చూడకపోవడం విచారకరమన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణానికి నిధులు విడుదల చేసి రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతినిత్యం పొలాలకు వెళ్లే రైతులందరికీ చాలా ఇబ్బందికరంగా మారింది. కల్వర్టు నిర్మాణం వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కల్వర్టు రోడ్డులో వ్యవసాయ రైతులే కాకుండా గ్రామానికి వెళ్లే వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కల్వర్టు నిర్మాణం లేదా తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నాలని కల్వర్టు నిర్మాణ పనులు త్వరలో పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# మైనింగ్ దందాతో ఊటుపల్లి

- పోతిరెడ్డిపల్లి రహదారి గుంతలమయం
- ఆవేధన వ్యక్తం చేస్తున్న తాండవాసులు





**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05)ః** దోమ మండలపరిధిలోని ఊటుపల్లి తాండా నుండి పోతిరెడ్డిపల్లి తాండాకు వెళ్లే బీటీ రహదారి మైనింగ్ వ్యాపారుల విచ్చలవిడిగా జరుగుతున్న దందా కారణంగా బిటి రోడ్డు తీవ్రంగా దెబ్బతింటోంది. ప్రభుత్వం ఒకేసారి వేసిన ఈ రహదారి ఇప్పుడు పూర్తిగా భ్రష్టుపడుతూ పడుతుందని వృద్ధులు వికలాంగులు పింఛన్ కోసం వెళ్ళే ఏకైక రహదారి తీవ్రమైన సమస్యగా మారుతుంది అన్ని పోతిరెడ్డిపల్లి, ఊటుపల్లి తాండాల ప్రజలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వర్షాకాలంలో మైనింగ్ కొంతవరకు ఆగిపోతే, రహదారి సమస్య తగ్గే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. అయితే రాత్రివేళల్లో కూడా ఇష్ట రాజ్యాంగ ప్రభుత్వ భూమిలో నుంచి అక్రమంగా మట్టి తవ్వి ఇలాంటి అనుమతులు లేకుండా మట్టి దందా కొన్ని రోజుల నుంచి టిప్పర్లు నడుస్తున్నాయని స్థానికులు ఆరోపించారు.

ఈ నేపథ్యంలో గోర్ బంజారా హక్కుల సాధన సమితి సభ్యులు రహదారిని పరిశీలించి మాట్లాడుతూ “సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి, లేని పక్షంలో ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. దీని వెనుక రాజకీయ అండదంటలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. రుజువైతే రాబోయే స్థానిక ఎన్నికల్లో తాండా పొలిమేర కూడా తాకనివ్వము” అని లంబాడ హక్కుల పోరాట సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ హెచ్చరించారు.

# కారు ఢీకొని ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05): కడ్తాల్ మండల కేంద్రంలోని బస్టాప్ వద్ద శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన నిల్చుని వున్న ముగ్గురి వ్యక్తులను కారు ఢీకొట్టిన ఘటన శుక్రవారం 6గంటలకు చోటుచేసుకుంది. కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా నల్లమడ గ్రామానికి చెందిన జిన్నె రంగులు, ఆదిలక్ష్మి, నర్సాపూర్ కిష్టప్ప అనే వ్యక్తులు కడ్తాల్ మండలంలోని ఓ తోటలో పనిచేసేందుకు శుక్రవారం ఉదయం హైద్రాబాద్ నుండి బస్‌లో వచ్చి తోటకు వెళ్ళడానికి ఉపక్రమిస్తుండగా హైద్రాబాద్ నుండి డిండి వైపు వెళ్తున్న టిఎస్ 07ఎఫ్‌వి 2299 నంబర్ గల కారు డ్రైవర్ అజాగ్రత్తతో అతివేగంగా కారు నడుపడంతో బస్టాప్‌లో నిల్చుని వున్న జిన్నె రంగులు, ఆదిలక్ష్మి, నర్సాపూర్ కిష్టప్పలు తీవ్ర గాయాలకు గురయ్యారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ జిన్నె రంగులు, ఆదిలక్ష్మిలను హైద్రాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి, కిష్టప్పను వెల్దండ సమీపంలోని ఎన్నమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు సి.ఐ వివరించారు. రంగులు ఉస్మానియాలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందడం జరిగిందని సి.ఐ తెలిపారు. ఈ మేరకు మృతుడి స్వగ్రామస్థుడైన పసుపులేటి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు.



చికిత్స పొందుతూ మృతిచెందిన జిన్నె రంగులు, పక్కనే అతని భార్య ఆదిలక్ష్మి

# భర్త తలపై బండ రాయి మోదీ చంపిన కసాయి భార్య....



రామచంద్రయ్య ఫైల్ ఫోటో



**కోటపల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05 ):** కట్టుకున్న భార్య తన భర్తను తలపై బండరాయి మోదీ హతమార్చిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రాంపూర్ గ్రామానికి చెందిన బసన్నోళ్ల రామచంద్రయ్య వయసు (44) సంవత్సరాలు గ్రామపంచాయతీ వర్కర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. మృతునికి 18 సంవత్సరాల క్రితం సుజాత తో వివాహము జరిగినది. అతనికి ఇద్దరు కుమార్తెలు. భార్య సుజాత తరచూ రామచంద్రయ్యతో వేరే ఊరికి వెళ్దామని గొడవపడేది అని అయితే దానికి ఆయన ససేమేరా అనడంతో అడ్డు తొలగించుకోవడానికి గురువారం మధ్య రాత్రి ఇంటి ముందు వాకిట్లో పడుకొని ఉన్న సమయంలో నిద్ర పోయిన విషయాన్ని గమనించిన రామచంద్రయ్య భార్య తలపై బండరాయి తో మోది చంపినట్లు తెలిపారు. అన్న బసన్నోళ్ల అంజయ్య ఫిర్యాదు మేరకు దారూర్ సీఐ రఘురాములు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం తర్వాత కుటుంబీకులకు అప్పగించినట్లు స్థానిక ఎస్సై శైలజ తెలిపారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

- నేల కూలిన సుమారు 4 వదల సంవత్సరాల రాగి చెట్టు



కందుకూరు, మేజర్‌న్యూస్( సెప్టెంబర్ 05): కందుకూరు మండలంలోని బాచుపల్లి గ్రామంలో తృటిలో ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం హనుమాన్ దేవాలయం వద్ద సుమారు 4 వందల సంవత్సరాల భారీ రాగి వృక్షం నేల కూలింది. ప్రతి రోజు చెట్టు కింద పెద్దలు,చిన్నారుల సేద తీర్చుకునే వారని భగవంతుని కృపవల్ల ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. వెంటనే కమిటీ సభ్యులు పడిపోయిన చెట్టును అక్కడి నుండి తొలగించారు. తాతల నాటి భారీ వృక్షం పడిపోవడంతో గ్రామ ప్రజలుతమ బాధను వ్యక్తం చేశారు.

## యువన్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యువన్ హై స్కూల్ లో గురువారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ తాటి మహేష్, కర్రీస్పాండెంట్ తాటి సుజాత సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులకు క్రీడ, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**● తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చొరవతో రైతులకు విద్యుత్ సమస్య పరిష్కారం**



**యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 05)** మండలం యాలాల అనుబంధ గ్రామం గోవిందరావుపేట్ గ్రామ సమీపంలో రైతులకు శాశ్వతంగా విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు మూడు విద్యుత్ ట్రాన్స్ఫారాలను ప్రారంభించారు,పేరి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సుమారు 25 లక్షల రూపాయలు ఖర్చు తో తాండూర్ ఎమ్మెల్యే బ్యూయని మనోహర్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు,గత కొన్ని సంవత్సరాలుగా కరెంట్ లోవోల్టేజ్ సమస్య సందర్భంగా రైతులు సంపూర్ణంగా పంటలను పండించుకోలేని పరిస్థితి నెలకొంది ప్రస్తుతం ఈ ట్రాన్స్ఫార్లతో రైతులు సంవత్సరంలో రెండు పంటలు తీసుకునే అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమానికి తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పదవి లేకుండా యాలాల మాజీ సర్పంచ్ పేరి నారాయణరెడ్డి గ్రామ యువ నాయకులు కుమార్ పేరి రాజేందర్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజేందర్ రెడ్డికి మద్దతు ఇస్తే యాలాల గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాడని నాయకులు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్ మాట్లాడుతూ యాలాల గ్రామానికి తన వంతు కృషి చేసి 45 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి వాళ్లకు మొదటి విడతలోనే బిల్లును కూడా చెల్లింపు చేసేందుకు ఎంతగానో కృషి చేయడం జరిగిందని కొనిగడారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు పేరి రాజేందర్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,కోఆప్షన్ జిల్లా మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా,తాండూరు ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ డైరెక్టర్ రాజు డైరెక్టర్ మొగులప్ప సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్, మహిపాల్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాగయ్య హైమద్ గడ్డం రాములు గౌడ్ అశోక్ సంకరం లాలు మారుతి శేఖర్ ఉమేష్ పూర్ణపురి నర్సింలు ఎల్లప్ప కిష్టప్ప ట్రాఫిక్ నర్సింలు అధికారులు పాల్గొన్నారు.

# మేడ్చల్, రాజబోల్లారంలో గణనాథుడి లడ్డూ వేలం పాటలు వైభవంగా...

**● మేడ్చల్‌లో రూ.40 వేలకే**

**● రాజబోల్లారంలో రూ.2.65 లక్షలకు లడ్డూ**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కేఎల్ఆర్ నగర్ రోడ్ నంబర్ 8లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం సాయంత్రం వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డూ వేలం పాట జరిగింది. ఈ సందర్భంగా రోడ్ నంబర్ 7 కాలనీవాసి శశికాంత్ నగ్వాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి వేలంలో పాల్గొని రూ. 40 వేలకే స్వామివారి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్థ్ నగ్వాన్‌తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజబోల్లారం



గ్రామంలోని రామాలయం దేవాలయం వద్ద లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన గుమ్మడిదాల శంకర్ రూ. 2,65,000/- చెల్లించి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఇది వరుసగా ఐదవసారి ఆయన లడ్డూను సొంతం చేసుకోవడం విశేషం. “నవరాత్రులంతా భక్తిశ్రద్ధలతో పూజలు జరిగిన లడ్డూను మరోసారి దక్కించుకోవడం మా కుటుంబానికి ఆనందకరమైన విషయం” అని గుమ్మడిదాల శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, కాలనీవాసులు, యువకులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# కీసర బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు

**మోడీకి పాలాభిషేకం - ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉద్యోగుల సన్మానం**



**కీసర,మేజర్ న్యూస్, సెప్టెంబర్ 5 :**

కీసర మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జీఎస్టీ విషయంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తగ్గింపులు చేపట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిర్ణయాన్ని హర్షిస్తూ స్థానిక బీజేపీ నాయకులు మోడీ చిత్రపటా



నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాల్ రాజు మాట్లాడుతూ, “ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం పేదలు, మధ్యతరగతి ప్రజల భారం తగ్గించడమే కాకుండా ప్రజల పట్ల ఆయన చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తోంది” అని అన్నారు. అదే విధంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కీసర మండల పరిధిలో గల ప్రభుత్వ ఉద్యోగులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ రెండు కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, బోడ శ్రీనివాస్ రావు, దొబ్బల శ్రీశైలం, అన్నోజిగూడ మల్లారెడ్డి, పొట్ట ఆంజనేయులు, కోల మల్లేష్ యాదవ్, గూడూరు నవీన్ రెడ్డి, సందీప్ ముదిరాజ్, చంద్రమౌళి, మచ్చని కృష్ణ యాదవ్, కోల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి రాఘవరెడ్డి సేవలు మరువలేనివి...

శామీర్ పేట,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):

అలియాబాద్ మాజీ సర్పంచ్ బండి రాఘవరెడ్డి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని గ్రామ ప్రజలు కొనియాడారు. శుక్రవారం కీర్తిశేషులు బండి రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా అలియాబాద్ గ్రామ ప్రజలు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



## హైదరాబాద్ వెళ్లిన గ్రామ పరిపాలన అధికారులు

**● జండా ఊపి బస్సులను ప్రారంభించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):** గ్రామా పాలన అధికారులకు నియామక పత్రాలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్న నేపథ్యంలో వికారాబాద్ జిల్లా నుంచి గ్రామ పరిపాలన అధికారులుగా నియమితులైన వారిని హైదరాబాద్ తీసుకువెళ్లేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ జిల్లా కలెక్టరేట్ నుంచి జండా ఊపి ప్రారంభించారు.వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులలో మొత్తం 139 మంది అభ్యర్థులు మరియు నోడల్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది తో కలిసి బయలు దేరారని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమము లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఏ ఓ పర్వీన బేగం, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వికారాబాద్‌లో మిలాద్ ఉన్ నబీ పండుగ ర్యాలీ



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05)ః వికారాబాద్ పట్టణంలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లీం సోధరులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి నుండి ప్రధాన రోడ్డులో ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ముస్లీం సోధరులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ర్యాలీలో వివిధ పార్టీ నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ వికారాబాద్ మండల అధ్యక్షులు ఎస్‌డి గయాజ్ పాల్గొని సంబురాలు జరుపుకున్నారు.

## చంద్రగ్రహణం కారణంగా కీసరగుట్ట దేవస్థానం ద్వారబంధనం

**● సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 1 గంటకు మూసివేత**

**● సెప్టెంబర్ 8న ఉదయం 6 గంటల నుండి దర్శనాలు**



**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5):**
కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం ద్వారాలు చంద్రగ్రహణం కారణంగా మూసివేయనున్నట్లు దేవస్థాన అధికారులు శుక్రవారం ప్రకటించారు. సెప్టెంబర్ 7వ తేదీ (ఆదివారం) సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 1.00 గంటలకు ఆలయ ద్వారాలు బంధించబడతాయి. తరువాతి రోజు, సెప్టెంబర్ 8వ తేదీ (సోమవారం) ఉదయం 4.00 గంటలకు సంప్రోక్షణ, స్వామివారికి అభిషేకం నిర్వహించబడుతుంది. అనంతరం ఉదయం 6.00 గంటల నుండి భక్తులకు దర్శనాలు మరియు పూజా కార్యక్రమాలు సాధారణంగా కొనసాగుతాయి.

భక్తులందరూ ఈ విషయాన్ని గమనించి తగు ఏర్పాట్లు చేసుకోవాలని దేవస్థానం చైర్మన్/ఫౌండర్ ట్రస్టీ, తాటకం నారాయణ శర్మ అలాగే అసిస్టెంట్ కమిషనర్ & ఈఓ కట్టా సుధాకర్ రెడ్డి లు సూచించారు.

# గణేష్ నిమజ్జనోత్సవాలు ఆనందోత్సాల మధ్య జరుపుకోవాలి

## • మహేశ్వరం డిసిపి సునితారెడ్డి



ఉత్సవమండపం ఎదుట మాట్లాడుతున్న మహేశ్వరం డిసిపి సునితారెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):** గణేష్ నవరాత్రోత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందకరమని, ఇదే స్పూర్తితో కులమతాలకు అతీతంగా ప్రజలంతా గణేష్ నిమర్జనోత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మహేశ్వరం డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. సునితారెడ్డి కోరారు. మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామంలోని బంకుల్ కాలనీలో ప్రతిష్టించిన వినాయక ఉత్సవమండపాన్ని మహేశ్వరం డిసిపి సునితారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, మాడ్గుల సి.ఐ వేణుగోపాల్, ఎస్.ఐలు నాగరాజు గౌడ్, రాఘవేందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, కెపి డెవలపర్స్ అధినేత కొత్త పాండుగౌడ్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా గణనాధుడిని



భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిసిపి, కెపి డెవలపర్స్ అధినేత

దర్శించుకొని వారు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ముఖ్య అతిధులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా డి.సి.పి సునితారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులంతా సోదరభావంతో గణేష్ నవరాత్రోత్సవాలను జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలుగకుండ ఉత్సవాలు నిర్వహిస్తున్న నర్సాయపల్లి బంకుల్ కాలనీ ఉత్సవకమిటిని డి.సి.పి సునితారెడ్డి , ఏసిపి రాజు , సి.ఐ వేణుగోపాల్, కె.పి డెవలపర్స్ అధినేత పాండుగౌడ్‌లు అభినందించారు. అనంతరం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏసిపి రాజు , సి.ఐ వేణుగోపాల్, కె.పి డెవలపర్స్ అధినేత పాండుగౌడ్, ఎస్.ఐ లు నాగరాజుగౌడ్, రాఘవేందర్ గౌడ్, ఉత్సవకమిటి సభ్యులతో కలిసి డిసిపి సునితారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు ఎస్.గణేష్, ఎన్.ప్రశాంత్,కొత్త గౌతం గౌడ్, సి.హెచ్ అరవింద్, ఎస్.శివ, ఎన్.శివ, సి.హెచ్. రాంచరణ్, సి.హెచ్ తరుణ్, గ్రామస్తులు, భక్తులు, పోలీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాడ్గులలో అంబరాన్నంటిన గణనాధుడి నిమర్జనోత్సవం

## • రూ. 123456లు పలికిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుడి లడ్డుప్రసాదం





**మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):** మాడ్గుల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుడి నిమర్జనోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తొమ్మిదిరోజుల పాటు భక్తుల నిత్యపూజలందుకున్న బొజ్జ గణపయ్యను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల భక్తులు, నాయకులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. నిమర్జనోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన లడ్డూ ప్రసాదవేలంలో భక్తులు పోటాపోటిగా పాల్గొనగా స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఒక లక్షా 23వేల 456 రూపాయలకు (సూధిని సాయన్న ) సూధిని సత్యనారాయణరెడ్డి కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా లడ్డూ ప్రసాదగ్రహితను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తుల పూజలు, మహిళల బతుకమ్మలు, కోలాటాల మధ్య గణనాధుడిని నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూధిని శ్రావణ్‌రెడ్డి, సూధిని పట్టాభి నారాయణరెడ్డి, సూధిని శ్రావణ్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, సందడి నారాయణ రెడ్డి, భరత్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, బాలవర్ధన్, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సత్యం రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాకేష్ రెడ్డి, దినేష్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యా అనుగ్రహం ప్రజలందరికి ఉండాలి

## – మండల మాజీ కోఆన్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 05):** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి అనుగ్రహం చేకూరి ప్రజలంతా ఆనందంగా ఉండాలని మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి ఆకాంక్షించారు. మండల పరిధిలోని కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలోశివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ ఉత్సవ మండపాన్ని శుక్రవారం మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి, మాజీ సర్పంచ్ మంగమ్మ నాగయ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాధుడి లడ్డుప్రసాద వేలం కార్యక్రమాన్ని నిర్వహించగా మాజీ సర్పంచ్ బొమ్ము మంగమ్మ నాగయ్య దక్కించుకున్నారు. ఈసందర్భంగా ఉత్సవకమిటి ఆధ్వర్యంలో లడ్డూ ప్రసాదగ్రహితను, మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం గణనాధుడిని నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.




మాజీ కోఆప్షన్ సభ్యులు, లడ్డూ ప్రసాదగ్రహితను సత్కరిస్తున్న ఉత్సవకమిటి సభ్యులు

# మంబాపూర్‌లో మిలాద్ –ఉన్–నబీ మమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రక్త దాన శిభిరం




**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05):** పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో శుక్రవారం మిలాద్ –ఉన్–నబీ మమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లీం యూత్ అధ్వర్యంలో రక్త ధాన శిభిరంను నిర్వహించారు.ముస్లీ యూత్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్ , ఉపాధ్యక్షుడు కచ్చి ఆయూజ్ వారి అధ్వర్యంలో తాండూరు ఆయూస్ బ్లడ్ బ్యాంక్ వారికి 30 మంది రక్త దానం అందచేశారు. ప్రతి గ్రామంలో పండుగలను తప్పకుండా నిర్వమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూమ్యా మస్జిద్ అధ్యక్షుడు ఎండీ ముజీఫ్, ఎండీ మైపూస్,ఎండీ కలీల్, ఎండీ మోహీద్, షేక్ ముజీదిన్ , సయ్యద్ ఇబ్రాహిమ్, ఫెరోజ్ , సయ్యద్ నిసార్, తాజోద్దిన్, మమ్మద్ ఎండీ సజ్జద్, ఎండీ గౌస్, షేక్ మైనోద్దిన్, ఎండీ ఖలీత్, మజీద్ ఎండీ సోఫిర్, ఎండీ బషీర్, ఎండీ అకాల్, ఎండీ ఖలీల్, హచ్ విజయకుమార్, ఎండీ సారాజ్, కమిటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.




# ప్రభుత్వ లీగల్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బి.పాపిరెడ్డి

## ... శుభాకాంక్షలు తెలిపిన వీర్లపల్లి రాజమల్లారెడ్డి కుటుంబ సభ్యులు



**మేడ్చల్, సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్):**

ఎల్లంపేట మున్సిపాలిటీకి చెందిన వీర్లపల్లి రాజమల్లారెడ్డి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ లీగల్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బి.పాపిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మహబూబ్ నగర్ జిల్లా సెషన్స్ ప్రిన్సిపల్ జడ్జిగా పనిచేస్తున్న బి.పాపిరెడ్డిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి లీగల్ కార్యదర్శిగా నియమిస్తూ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.. శుక్రవారం హైదరాబాదులో తన కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా వీర్లపల్లి రాజమల్లారెడ్డి కుటుంబ సభ్యులు శాలువా కప్పి, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి మాట్లాడుతూ – "బి.పాపిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ లీగల్ కార్యదర్శిగా నియమించబడటం మాకు గర్వకారణం. మా ప్రాంతానికి ఇది ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టింది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీర్లపల్లి భాగ్యరెడ్డి, రామోదర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘణపూర్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం
# నూతన అధ్యక్షుడిగా వేముల పరమేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05) : కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం ఐక్యతతో కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ గ్రామ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఉప్పల్ సర్కిల్ సీనియర్ ఇన్స్పెక్టర్ సిద్దిరామేశ్వర్ ఎన్నికల అధికారి ఆధ్వర్యం లో శుక్రవారం జరిగాయి. ఈ ఎన్నికలలో గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా వేముల పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా వేముల రమేష్ గౌడ్, కార్యదర్శిగా మండల రమేష్ గౌడ్, డైరెక్టర్లుగా వేముల లలితగౌడ్, వేముల పద్మగౌడ్, వేముల శంకర్ గౌడ్, వేముల హేమంత్ గౌడ్, కీస రాజేశ్వర్ గౌడ్, సలహాదారులుగా వేముల గోవర్ధన్ గౌడ్, వేముల శ్రీనివాస్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈ మేరకు నూతన కార్యవర్గం సభ్యులను కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు వేముల పరమేష్ గౌడ్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంఘం అభివృద్ధికి అందరిని కలుపుకోని ఐక్యతతో నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వేముల లక్ష్మయ్య గౌడ్, తాటికొండ మల్లేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వేముల నత్తయ్య గౌడ్, తదితర నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 5): మొహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని కొడంగల్‌లో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో మిలాద్–ఉన్–నబీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి కొడంగల్ పట్టణంలోని మక్కా, జామే, ఇబ్రహీమియా, మదర్సా మస్జీద్‌లలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మిలాద్ ఉన్ నబీ విశిష్టతను ముస్లిం మత పెద్దలు వివరించారు. చెడును వీడి మనిషి సన్మార్గంలో పయనించేందుకు మొహ్మద్ ప్రవక్త బోదనలు ఆచరణీయం అన్నారు. ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకోల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మొహ్మద్ ప్రవక్త అన్నారు. నాతే షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు మైనారిటీ నాయకులు బహుమతులు అందించారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శుక్రవారం ఉదయం జామే మస్జీద్‌లో అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా ముస్లిం స్మశాన వాటికలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# లక్ష 90వేలకు అన్నోజగూడ బంజార యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డు వేలం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ బంజార యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ఉంచిన లడ్డు, పండ్లు పూలకు శుక్రవారం తండా పెద్దల సమక్షంలో నిర్వహించిన వేళం పాటలో విస్లావత్ జగన్ నాయక్ లక్ష 90 వేలకు లడ్డును కైవసం చేసుకున్నారు. పండ్లు పూలను గుగులోత్ తారా సింగ్ నాయక్ 26వేలకు కైవసం చేసుకున్నారు. ఈ మేరకు తండా పెద్దలు నానావత్ రాంసింగ్ నాయక్, నానావత్ బిక్కు నాయక్, ఆంగోత్ లక్ష్మణ్ నాయక్, నానావత్ రెడ్యా నాయక్, నానావత్ జితేందర్ నాయక్ లు వైళం పాటలో లడ్డు, పండ్లు పూలు దక్కించుకున్న జగన్ నాయక్, రాంసింగ్ నాయక్లను శాలువాలతో సత్కరించి లడ్డు, పండ్లు పూలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుని ఆశీలు అందరిపై ఉండాలని కాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక కమిటీ సభ్యులు గుగులోత్ గోవింద్ నాయక్, నానావత్ విజయ్ సింగ్ నాయక్, నానావత్ రాకేష్ నాయక్, అంగోత్ సంతోష్ నాయక్, విస్లావత్ ప్రశాంత్ నాయక్, వేణుగోపాల్ నాయక్, బంజారా యూత్ కమిటీ అధ్యక్షుడు విస్లావత్ వినోద్ నాయక్, ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంగోత్ ఆదిత్య నాయక్, కోశాధికారి గుగులోత్ రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
## • మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 05): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ గురువులు వీరయ్యని, శ్రీరాములు గారిని, కడియాల నర్సింలుని మరియు విజయరాజ్‌ని వారి వారి నివాసలకు వెళ్లి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ వారి పాదాలకు నమస్కరించారు. అనంతరం విద్యా, సంస్కారం నేర్పి జ్ఞానాన్ని పంచుతున్న గురువులకు మరియు ప్రజలందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

# పోచారం సద్భవన టౌన్ షిప్‌లో మిగులు సింగిల్ బెడ్ రూమ్, డబుల్ బెడ్ రూమ్ ప్లాట్ల విక్రయం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05) : పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం సద్భవన టౌన్ షిప్ మిగిలిన సింగిల్ బెడ్ రూమ్, డబుల్ బెడ్ రూమ్ ప్లాట్ల విక్రయానికి ఉన్నాయని పేద మధ్య తరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ బోర్డ్ ఛీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పోచారం సద్భవన టౌన్ షిప్ 30 ఎకరాలల విస్తీరణంతో ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటి అని, ఇందులో గత నెల ఆగస్టు 2న తీసిన డ్రా తర్వాత మిగిలిన సింగిల్ బెడ్ రూమ్ ప్లాట్లుల విక్రయానికి హౌసింగ్ బోర్డ్ మంచి అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. ప్లాట్లు తీసుకునే వారు మేనేజింగ్ డైరెక్టర్ టిజిఆర్ఎస్ఎల్ పేరుమీద సింగిల్ బెడ్ రూమ్ కు లక్ష రూపాయాలు, డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లకు 2లక్షల రూపాయలతో డిడి తీయాలని పేర్కొన్నారు. ఈ అవకాశం కొన్ని రోజుల మాత్రమే ఉంటుందని ఇట్టి అవకాశాన్ని పేదలు, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్
- జెసిబి సాయంతో చెత్త, మట్టి తొలగింపు



పూడూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 5): మురుగు కాల్వలో చెత్త,బురద పిచ్చి చేరడంతో మురుగు నిరంత రోడ్లపై ప్రవహిస్తుందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలో రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను మోరీలలో పేరుకు పోయిన బురదను జెసిబి సహాయంతో తన సొంత నిధులతో తొలగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు లేక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు.గ్రామ పంచాయతీలలో ఆరకోర నిధులతో అధికారులు చేసేదేమీ లేక అధికారులు చేతులెత్తేస్తున్నాని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల ఆరు బయట పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురుగు కాలువలలో నీరు నిలిస్తే దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ మలేరియా వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామయ్య వెంకటయ్య చోటే ఖాన్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు
## • మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 05): పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని రాకొండ మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, అన్నారు.రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, చాపల శ్రీనివాస్, కొత్త చంద్రయ్య, బండి వెంకటయ్య, ఖాజామియా , మజ్జిగ రాములు,కావాలి రామచంద్రయ్య, , కావలి లక్ష్మయ్య, చాపల నవీన్,మజ్జిగ మహేష్, కొత్త అంజయ్య, వడ్ల రవీందర్, మజ్జిగబంధ్యయ్య,విజయ్ సింగ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.